## కథ

"లవ్ ఈజ్ ఓన్లీ ఛాటర్... ఫ్రెండ్స్ ఆర్ ఆల్ దట్ మేటర్..." రెస్టారెంట్‌లో టిఫిన్ చేసి, కాఫీ సిప్ చేస్తూ నాలుగు వైపులా పరికిస్తూంటే ఎల్లో కలర్ వాల్ మీద కన్పించిన ఆ సీనరీ నన్నెంతగానో ఆకర్షించింది. లాన్‌లో కూర్చుని ఇద్దరు మాట్లాడుకుంటున్న దృశ్యమది. పైభాగంలో బ్లాక్ లెటర్స్‌లో ఉన్న కొటేషన్ మరీ నచ్చింది. అభి మనసులో మెదిలాడు. అప్రయత్నంగా నా కళ్ళు సజలాలయ్యాయి.

# అభి

### అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి

'ఎలా ఉన్నాడో అభి... ఏం చేస్తున్నాడో?'

"మూర్తిగారూ! ట్రాన్స్‌ఫర్ మీద మీరెక్కడికైనా వెళ్ళిపోతే నన్ను మరిచిపోరు కదూ?" అతని ఆత్మీయస్వరం చెవుల్లో మారుమ్రోగుతోంది. ఆ ప్రేమాభిమానాలు, ఆ మమతానురాగం, సౌజన్యం, విలక్షణమైన స్నేహం అతనికే సొంతమేమో! ప్రతిఫలంగా అతనికి నేనిచ్చిందేమిటి? ఏదో అపరాధభావం నా అంతరంగాన్ని కదిపివేసింది.

'అభీ! ప్లీజ్... నన్ను క్షమించవా?' మూగగా రోదించింది హృదయం.

కర్కశమైన నా ప్రవర్తన తాలూకు ఇన్సిడెంట్స్ ఒకటి తరువాత ఒకటి జ్ఞాపకమొస్తూంటే, కసిగా పాన్‌పరాగ్ నములుతూ బిల్ పే చేసి బయటికి వచ్చాను. బాధాకరమైన గతం తాలూకు ఆలోచనలను వదిలించుకోవాలని ఎంత ప్రయత్నించినా అవి నన్నీ జన్మలో వదిలిపోయేటట్టు లేవు!

అభి చెప్పాడోసారి. "జ్ఞాపకాలతో బ్రతికే వ్యక్తి వృద్ధుడౌతాడు. భవిష్యత్ ప్రణాళికలలో బ్రతికే వ్యక్తి యువకుడుగా ఉంటాడు" అని. ఎంత నిజం! ముప్పై ఐదు యేళ్ళకే ముసలి అవతారంలోకి వచ్చేసిపోయాననిపిస్తోంది. దవడలన్నీ పీక్కుపోయి, జుట్టంతా రాలిపోయి, అర్భకంగా ఉన్న నా పరిస్థితి నాకే దయనీయంగా ఉంటోంది. నాలాంటి వాళ్ళకి భవిష్యత్ గురించి ఆలోచించడానికేం వుంటుంది?

అర్థంలేని ఊహలతో గడిపిన కాలేజీ రోజులు, అనుభవాలకందని వాదాలతో అనిర్వచనీయమైన భావనలతో కాలక్షేపం చేసిన తరువాత రోజులు తలుచుకుంటూంటే అసహ్యమేస్తోంది. ప్రేమరాహిత్యంలో బ్రతికిన బాల్యం అనుక్షణమూ వెంటపడి వెక్కిరిస్తూంటే నాలో పెరిగిపోయిన అశాంతి, ఆందోళన నన్ను కొన్ని దురలవాట్లకు బానిసను చేశాయి. స్మోకింగ్, పాన్‌పరాగ్, గుట్కా, అప్పుడప్పుడూ డ్రింకింగ్- వీటితో నా వళ్ళు గుల్లయింది. ఒక్కటొక్కటే మానేయాలని, అభిలాగా జీవితం గడపాలనీ నాకూ ఎంతో కోరికగా వుంటుంది. కానీ, ఒక్క అలవాటూ మానలేకపోతున్నాను.

ఎప్పుడూ పెదవులపై చిరునవ్వుతో ఎంత అందంగా ఉంటాడు అభి! గలగలపారే సెలయేరులా అతను మాట్లాడే మాటలు ఎంత బావుంటాయి! ఆ నవ్వును హర్షించలేకపోయాను. ఆ మాటలను మెచ్చుకోలేకపోయాను. ఆ హృదయ స్వచ్ఛతను అభినందించటం చేతకాలేదు..నాకు ఆ వూళ్ళో వున్నంత కాలమూ! నేను చేయలేనిదెవరైనా చేస్తే, నాలో లేని మంచి లక్షణాలు ఎవరిలోనైనా వుంటే నాకు ఈర్ష్య, అసూయ!

తనంతట తను స్నేహంగా దగ్గరకి వచ్చి మాట్లాడుతుంటే అతనిలో లేని లోపాలు వెతికాను. అసహ్యించుకున్నాను. అనాదరించాను. అయినా రచయితగా నన్నారాధించిన అభి, వ్యక్తిగా నన్నసహ్యించుకోలేకపోయాడు. అపారమైన సానుభూతితో, మహోదాత్తమైన మనసుతో, ప్రేమపాశంతో నన్ను జయించిన అపురూప స్నేహితుడు అభి.

ఏదో వీక్లీలో నా ఫొటో, పరిచయం చూసి నేను పని చేసే కంపెనీకి వచ్చి మొదటిసారిగా నన్ను పలకరించాడు అభి. నన్నతను గౌరవించే తీరుకు నా ఈగో శాటిస్‌ఫై అయింది. అందుకే క్లుప్తంగానైనా మాటలు కలిపాను. రెండ్రోజుల తరువాత దారిలో కలిసి గబగబా ఏదో మాట్లాడేస్తుంటే నాకు చిరాకేసింది. ఇతరులను ప్రేమించగలిగే వ్యక్తి స్వేచ్ఛను ప్రేమిస్తాడు. స్వేచ్ఛగా మాట్లాడతాడు. స్వతంత్రంగా వ్యవహరించగలుగుతాడు. అతనిలోని ఆ స్వేచ్ఛాధోరణే బహుశా నాకంటగింపై వుంటుంది! ఎందుకంటే నేను నన్ను నేను ప్రేమించుకునే వ్యక్తిని, రాతలలో ఎన్ని చెప్పినా..! నేను అధికారాన్ని మాత్రమే ప్రేమించగలను! అందుకే అతన్ని చిన్నబుచ్చాలని ఒక్క కసురు కసిరాను. "ప్రవాహంలా మాట్లాడటం కాదు. విచక్షణతో, ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడటం ప్రధానం.."

అభి కళ్ళ నీళ్ళ పర్యంతమై "సారీ మూర్తీగారూ! ఎక్కువగా మాట్లాడినట్లున్నాను" అని కాసేపు మౌనంగా నాతో నడిచి మళ్ళీ మరునాడు కలుస్తానని వెళ్ళిపోయాడు. 'రాడేమో' అనుకున్నాను. చిత్రంగా చిరునవ్వుతో నేను కంపెనీకి వెళ్ళేసరికి ఆ ఉదయం కంపెనీ గేటు దగ్గరే ఎదురయ్యాడు. నాకు నవ్వాలన్పించకపోయినా నవ్వి "సాయంత్రం కలుద్దాం... వెళ్ళిరా" అన్నాను. తృప్తిగా తల ఊపి, అమాయకంగా కదిలిపోతున్న అభిని చూస్తే కించిత్తు జాలి కలిగింది ఆ క్షణంలో. అంతలోనే సహజాతమైన అసహనంతో 'వెర్రివెధవ... వెంటపడి తిరుగుతాడు!' అన్పించింది.

నాకతనిమీద ప్రేమ లేకపోలేదు, కానీ ఆ అపరిమితమైన తెలివితేటలకి, నాకు లేని ఆ మధురమైన సంభాషణాచాతుర్యానికి అసూయ కలుగుతూంటుంది. ఈ అసూయాద్వేషాలే నాలో ఉన్న ప్రేమని కప్పేస్తూ డామినేట్ చేస్తూంటాయి.

తనెంత కష్టపడి చదువుకున్నాడో, దుర్భరమైన దారిద్ర్యంలో ఎన్ని బాధలు పడ్డాడో, డిగ్రీ పూర్తి చేసిన తరువాత నాలుగేళ్ళపాటు నిరుద్యోగంతో ఎంత తల్లడిల్లిపోయాడో, బ్యాంక్‌లో జాబ్ వచ్చాక రెండేళ్ళల్లోనే ఇంటి పరిస్థితినెలా మెరుగుపరుచుకున్నాడో... ఈ విషయాలన్నీ అరమరికలు లేకుండా నాతో చెప్పుకునే వాడు అభి. అలా చెప్పుకోవడంలో అతనికేమన్నా ఆత్మతృప్తి కలిగేదేమో కానీ నాకు మాత్రం విసుగ్గా, ఇన్‌టాలరెన్స్‌గా వుండేది. నా హృదయాంతరాళంలో అనుక్షణం ఏదో గందరగోళం! అతని కంటే దీనమైన బాల్యం నాది. ఎక్కడ పుట్టానో, ఎవరికి పుట్టానో తెలీదు. ఊహ తెలిసేసరికి తాగుబోతు రిక్షా రంగయ్య- కొడుకుని. తల్లిప్రేమ లేదు, తోబుట్టువుల బంధం లేదు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ స్కూల్లో ఏదో చదివి, టెంత్ తరువాత ఓ హోటల్ సర్వర్‌గా చేరి, ప్రయివేటుగా ఇంటర్, డిగ్రీ పూర్తయిందనిపించాను. అప్పట్నించే కథలవీ రాయటం అలవాటైంది. ప్రసిద్ధ రచయిత శారద హోటల్‌లో సర్వర్‌గా చేస్తూనే ఎన్నో రచనలు చేసాడు. ఆయన 'మంచి-చెడూ', 'అపస్వరాలు' లాంటి నవలలు, కథలు నాకెంతో స్ఫూర్తినిచ్చి కలం పట్టేలా చేసాయి. ఏ కొద్దో, గొప్పో అదృష్టం ఉండటం వల్ల ఈ పొగాకు కంపెనీలో జాబ్ వచ్చింది. కాస్త ఊపిరి పీల్చుకున్నట్లైంది. తాగి తాగి ఒక నాడు రోడ్డు మీద యాక్సిడెంట్‌లో పోయాడు నన్ను కొంత కాలం పెంచిన రంగయ్య. నేనిక ఏకాంత ద్వీపాన్నయ్యాను.

అయినా అందరూ ఏవో భ్రమలలో జీవితం గడుపుతూంటారుగాని, ఎవరికివారే ఏకాంత ద్వీపాలు. అందరూ వంటరివారే. ఎవరికీ ఎవ్వరూ ఉండరు. ఈ తాత్కాలిక బ్రతుకు పయనంలో ఎవరి మజిలీ వారిదే!

నిరంతరం భిన్న భిన్న భావాలతో నా మనసంతా అశాంతిగా, అలజడిగా ఉంటుంటుంది.

నా ఆలోచనల్లో నేనుంటే అభి వచ్చి ఏమిటేమిటో మాట్లాడేస్తూ వుండేవాడు. అతనికి తెలియని విషయమంటూ లేదేమో అన్పిస్తుంది. సాహిత్యం, కళలు, సైంటిఫిక్ నాలెడ్జ్, స్పోర్ట్స్-ఏదైనా సరే అనర్గళంగా మాట్లాడగలిగే విషయపరిజ్ఞానం ఉందతనిలో.

ఒకసారి నేను డ్రింక్ చేసి ఉన్నప్పుడు నా రూమ్‌కు వచ్చాడు అభి.నాకు ఉత్తప్పుడే అసహనం ఎక్కువ. ఇక తాగితే వేరే చెప్పాలా? అభిని చూడగానే మొహం చిట్లించి ఎందుకొచ్చావన్నట్లు చూశాను. అప్పుడు సమయం కూడా రాత్రి తొమ్మిది గంటలవుతోంది.

"మీకో మంచి ప్లాట్ చెప్పాలని వచ్చాను. కాని మీరు ఔటాఫ్ మూడ్‌లో వున్నట్టున్నారు" మృదువుగా అన్నాడు.

నేనేం మాట్లాడలేదు. 'కాసేపువాగి అతనే పోతాడులే' అన్నట్టు మత్తుగా మంచం మీద వాలిపోయాను.

"మీకీ అలవాటు కూడా ఉందన్నమాట! ఒక దురలవాటుకు పెట్టే ఖర్చుతో ఇద్దరు పిల్లల్ని పోషించవచ్చంటాడు ఫ్రాంక్లిన్. అన్నీ తెలిసిన వాళ్ళు... సమాజం పట్ల బాధ్యత కలిగి వుండవలసిన

రైటర్ మీరు! మీరే ఇలా అయిపో .." అంటూ ఇంకేదో చెప్పబోతూంటే "షటప్" అని చెంప పగలగొట్టాను.

"మీరింత దిగజారిపోయిన వా నుకోలేదు. గుడ్‌బై" అనేసి వెళ్ళిపోయాడు.

తొందరపడి అతని మీద చే చేసుకున్నందుకు నాలో నేనే కుమిలిపోయానా తరువ . దాదాపు పదిహేను రోజులపాటు అతను నన్ను కల దు. నేనూ అతనికి ముఖం చూపించలేకపోయాను. కరాడేమో, మాట్లాడ డేమో అనుకుంటూన్నంతలో ఒక యంత్రం కలిసాడు. జరిగిందంతా మర్చిపోయినట్లే ప్లె ంట్‌గా మాట్లాడాడు! నేనే కొంచెం గిల్టీగా ఫీలయ్యాను.

"గురుదత్ 'ప్యాసా' ఆడుతోం అలంకార్ థియేట ర్‌లో. చూద్దాం వస్తారా?" అడిగాడు ప్యాయంగా.


మౌనంగా అతన్ని అనుసరించ ు. ఆరోజు దారిలో ఎన్ని కబుర్లు చెప్పాడో అభి! నిమా కళాత్మకంగా చాలా చక్కగా వుంది. అపు రూపమైన గురుదత్ నటనా కౌ ాన్ని గుర్తు చేసుకుంటూ నడుస్తూంటే స న్‌గా అన్నాడు అభి "నేనొకటి అడగొచ్చ టారా?" అని సాలోచనగా చూశాడు నావైపు.

నా వ్యక్తిగతమైన విషయాలె ైనా అడిగితే నాకు చాలా కోపం వస్తు ి. "వద్దు... అడగకూడనివేవీ అ గొద్దు.." అన్నాను సీరియస్‌గా. నిశ్శ బ్దంగా ఉండిపోయాడతను. ఏం అడిగి, ఏం సలహా ఇద్దామనుకు న్నాడో? "అభీ! జనరల్ విషయాలు మాట్లాడుకుందాం. ఎవరైనా నాలోకి తొంగి చూడటం నాకిష్టం వుండదు" అన్నాను చిరాగ్గా.

"అలా ఎందుకనుకుంటారు? మీ శ్రేయస్సును కోరుకునే స్నేహి తుడిగా మీ వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించే హక్కు నాక లేదంటారా? మీ రచనలు అం ికీ ఎంతో స్ఫూర్తిదాయకంగా వుంటాయ కానీ మీకు మీరు మాత్రం అన్యాయం ేసుకుం టున్నారు! మీకేం తక్కువ చెప్పం . చక్కగా సంపాదించుకుంటున్నారు. పెళ్ళెం ుకు చేసుకోకూడదు? మా బ్యాంక్‌లో ఎంప్లాయీ శారదగ ని... మంచి మనిషి. కుటుంబ బాధ్యతల వల్ల ముప్పైఏ ళ్ళొచ్చినా పెళ్ళి చేసుకోలేదు. ఇప్పుడు చేసుకోవాలని ర్ణయించుకున్నారు. మొన్ననే వాళ్ళ నాన్నగారొచ్చి నాతో ఈ విషయం కదిపి, తగిన వరుడిని వెదికే బాధ్యత నామీ పెట్టారు. నా దృష్టిలో ముందుగా మీరే మెదిలారు. ఈ ళ్ళికి మీరొప్పుకుంటే నాకెంత ఆనందంగా వుంటుందో. ఆలోచించి నిర్ణయం తీసుకోండి. చొరవ తీసుకుని ఎక్కు గా మాట్లాడాననిపిస్తే క్షంతవ్యుడినే ననుకుంటాను."

అంతా విని అతన్నోసారి సీరియ స్‌గా చూసి, అటువై పుగా ఆటో వెడుతూంటే పిలిచి కు ప్చున్నాను మలకపేట పోనివ్వమని. నా నిర్లక్ష్యం, తిరస్కా నాతో మాట్లాడాలని ప్రయత్నించే వాళ్ళని ఎప్పుడూ అవమానపరుస్తూనే వుండాయి. అందుకే నాకు మంచి ఫ్రెండ్సెవరూ మిగ ల్లేదు. అభి మాత్రం నన్ను కాదని ఉండలేకపోయే వాడు

ఆ తరువాత కొన్నాళ్ళు మా మధ్య మాటలు లేవు. నా మనసులో ఏ మూలో బాధగా ఉన్నా ఉదాశీనంగానే ఉండిపోయాను. ఓ ఆదివారం వచ్చి అతని సిస్టర్ మేరేజ్‌కి ఇన్‌వైట్ చేసి, ఓ రెండు గంటల సేపు పిచ్చాపాటి మాట్లాడి వెళ్ళాడు. నేను జనంలో కలవలేని మనిషిని. ఫంక్షన్స్‌కీ, వాటికీ వెళ్ళడం బొత్తిగా అలవాటు లేదు. కాని అభి మళ్ళీ కూడా వచ్చి మరీ మరీ చెప్పడంతో తప్పనిసరిగా వెళ్ళవలసి వచ్చింది.



పెళ్ళి చాలా నిరాడంబరంగా, అందంగా జరిగింది. వచ్చినవాళ్ళు కూడా ఓ యాభైమంది కంటే వుండరనిపించింది. మంగళసూత్ర ధారణ జరిగిన తరువాత కాస్త వీలు చేసుకుని అభి నా దగ్గరకు వచ్చాడు ఆమెతో.

"వీరే శారదగారంటే.." అంటూ పరిచయం ప్రారంభించాడు. మొహాన చిరునవ్వు పులుముకుని "నమస్తే" అనక తప్పలేదు నాకు.

"శారదగారూ...చెప్తుంటానే మా మూర్తిగారని. మంచి రచయిత" అని చెప్తూన్న అభివంక క్రీగంట చిరుకోపంతో చూసి "సరేలే... పరిచయాలు తరువాత. పనేమన్నా వుంటే చూసుకో" అన్నాను.

"మాట్లాడుతూండండి, మళ్ళీ వస్తాను" అని ఆవిడతో చెప్పి, నావైపోసారి చిరునవ్వుతో చూసి వెళ్ళాడు. సాహిత్యం గురించి, నా ఉద్యోగం గురించి ఆమె వేసిన ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానం చెప్పి ఊరుకున్నాను. నేను మితభాషినని గ్రహించి తనే తన గురించి ఓ పావుగంట గుక్కతిప్పుకోకుండా అన్ని వివరాలు అందించేసింది. అవన్నీ అభి ద్వారా అంతకుముందు నేను విన్నవే!

"ఒక అర్జంట్ పనుంది. అభితో చెప్పండి. నేనిక వెళతాను" అంటూ మెల్లిగా ఇవతలికి వచ్చేసాను. అంతే!

ఆ పెళ్ళిలో చూడటమే అభిని. మళ్ళీ ఇద్దరమూ కలుసుకోలేదు. మాట్లాడుకోలేదు. అంతలో నాకు ట్రాన్స్‌ఫరై ఇక్కడికి వచ్చేసాను. అలవాటు పడిన వంటరితనమే

అయినా, ఈ క్రొత్తచోట ... దుకో అభి పదే పదే ... నకు వస్తున్నాడు. అ... చ ాడాలనిపిస్తో ... మాట్లాడాలనిపిస్తో ... అతని మాటలు వింటూ ఉండిపోవాలనిపిస్తోంది!

అభీ... నన్నెందుకు కలి సావు... నీ స్నేహంతో పాషాణమయమైన నా హృదయాన్నెందుకు కరిగించావు? ఇప్పుడు చూడు నేనెంత బాధపడుతున్నానో? ఈ చీకటి మూసిన ఏకాంతంలో నాకు తోడు కావాలన్పిస్తోంది అభీ! నాకో తోడు కావాలన్పిస్తోంది!

ముఖం చేతుల్లో కప్పుకుని బావురుమంటూ ఏడ్చాను ఆ నిర్జనమైన పార్క్‌లో కూర్చొని. నా స్థితికి నామీద నాకే జాలేసింది. అప్పుడే ఓ నిర్ణయానికి వచ్చాను.అభీ! నాకు మారాలని వుంది. ఆనందంగా జీవితం గడపాలని వుంది. ఇక వ్యర్థమైన ఆలోచనలతో జీవిత మధుపాత్రను ఒలకబోసుకోను. నీ మాట వింటాను అభీ. శారదను వివాహం చేసుకుంటాను. పెళ్ళికి నేనొప్పుకుంటే నీకు చాలా ఆనందంగా ఉంటుందన్నావ్‌గా! వచ్చేస్తున్నాను అభీ..నీ దగ్గరికి రేపే బయల్దేరి వచ్చేస్తున్నాను.

కుదుటపడ్డ మనస్సుతో లేచి రూమ్‌కి వచ్చాను.

వరండాలో కుర్చీలో కూర్చుని ఇంటి ఓనర్‌తో మాట్లాడుతున్న ఆ వ్యక్తి! అరె..అతనే కదూ? అతనే నా ప్రియమైన అభి!నా కళ్ళల్లో నీరు చిప్పిల్లింది. ఆశగా, ఆరాటంగా, ఆర్తిగా చూశాను. "అభీ!" అంత దూరంలోంచే నా పిలుపు విని సంభ్రమంగా లేచి వచ్చాడు. "వచ్చావా అభీ... నన్ను చూడాలనిపించి, నన్ను వదిలిపెట్ట లేక వచ్చేసావా?! ఎప్పటికీ నన్ను మరిచిపోవు కదూ. నీ స్నేహం లేనిదే నేను బ్రతకలేను అభీ! గతంలో నా పొరపాట్లకి నన్ను క్షమిస్తావు కదూ?" అంటూ ఆనందోద్వేగంతో మాటలు తడబడుతూండగా అభి భుజం మీద తలవాల్చానుతృప్తిగా.